# ఎంత మంచి మనసో..

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించేలా...
- గొప్ప మనసు చాటుకున్న పివికే.5ఇంక్లైన్ ఉద్యోగులు, అధికారులు
- నెలసరి జీతం నుండి రూ.50 సోషల్ వెల్ఫేర్ ఫండ్‌కు వితరణ
- వితరణతో లక్ష రూపాయల విలువ గల ఆర్.ఓ.ప్లాంట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందజేత
- ఆర్.ఓ. ప్లాంట్‌ను ప్రారంభించిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు



**శామ్, ఆగష్టు03(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా పరిధిలోని పివికే.5 ఇంక్లైన్‌లో పనిచేయుచున్న ఉద్యోగులు, అధికారులు గొప్ప మనసు చాటుకున్నారు. పివికే.5 ఇంక్లైన్‌లో పనిచేయుచున్న ఉద్యోగుల, అధికారుల అందరి నెలసరి జీతం నుండి ప్రతి నెలకు 50 రూపాయల చొప్పున సోషల్ వెల్ఫేర్ ఫండ్ కొరకు రికవరీ గత కొంతకాలంగా చేస్తున్నారు. ఆ వితరణతో లక్ష రూపాయల విలువ గల ఆర్.ఓ. ప్లాంట్‌ను తీసుకొని త్రాగు మంచినీటి అవసర మున్న రుద్రంపూర్ గవర్నమెంట్ హై స్కూల్ పిల్లల కొరకు కొన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ఎం.షాలెం రాజు హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ ఈ కార్యక్రమమునకు రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఇటువంటి కార్యక్రమంలో ఉద్యోగుల వితరణతో చేయడం హర్షించదగిన విషయము అని, పివికే.5ఇంక్లైన్ గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్‌కు, పివికే.5 ఇంక్లైన్ ఉద్యోగులకు, సహకరించిన కార్మిక నేతలను అభినందించారు. ఇటువంటి కార్యక్రమములను సింగరేణి సంస్థ ప్రోత్సాహం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు పాటు ఎస్ ఓ టు జి ఎం జి.వి.కోటిరెడ్డి, ఏజీఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, పివికె.5 ఇంక్లైన్ ఏజెంట్ బి.రవీందర్, ఏరియా రక్షణాధికారి ఎం.వెంకటేశ్వర్లు, పివికె. 5ఇంక్లైన్ గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, సీని యర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణారెడ్డి, కొత్తగూ డెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, కూసన వీరభద్రం, పివికె.5ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ చిలకరాజయ్య, ఉమా ఇన్, విజయగిరి శ్రీనివాస్, రుద్రంపూర్ గవర్నమెంట్ హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

### 8వ వార్డ్ కౌన్సిలర్లు జమలయ్య

**శామ్, ఆగష్టు03(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్టు పరిధిలోగల రామవరం సెక్టార్ పంజాబ్ గడ్డ ఎనిమిదవ వార్డులో శైలజ ముంతాజ్ అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగంఅ తల్లిపాల విశిష్టత గురించి తల్లులకు వివరించారు. తల్లిపాల వల్ల తల్లికి బిడ్డకి అనుబంధాన్ని పెంచుతాయని, తల్లిపాలు పిల్లలకి పట్టించటం వలన సమతుల్య పోషకాహారాల అందుతాయని, తల్లిపాలు వలన కావలసిన విటమిన్స్ ప్రోటీన్స్ వంటివి పిల్లలకు వస్తాయన్నారు. తల్లిపాలు శిశువుకి ఆరోగ్యకరం బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలని, తల్లిపాలు త్రాగుతూ పెరిగే పిల్లలకి భవిష్యత్తులో డయాబెటిక్ రాదని, పుట్టిన నాటి నుండి తల్లి పాపకి కనీస ఒక సంవత్సరం ఆరు మాసాలు తల్లి పాలు పట్టించడం ఎంతో మేలు అని, తల్లి బిడ్డకి పాలిచ్చే తల్లి కూడా బలమైన పోషకాహారం తీసుకోవాలని, ఒత్తిడి లేకుండా సుఖసంతోషాంగా కుటుంబ సభ్యులు ఆ బాలింతకు పోషకాహారం అందించాలని పేర్కొన్నారు. అనంతరం పిల్లలకి నులిపురుగు మందులు కూడా ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో బాలింతలు గర్భిణీలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రైతుల కష్టం తెలిసిన సీఎం కేసీఆర్

- రైతులకు రూ.19వేల కోట్ల రుణమాఫీ చేయడం హర్షణీయం
- ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బీఆర్ఎస్ నాయకులు



**శామ్, ఆగష్టు03(కెరటం ప్రతినిధి)**

రైతుల కష్టం తెలిసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని, రైతులకు రూ.19వేల కోట్ల రుణమాఫీ చేయడం హర్షణీయమని, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతన్నను రాజును చేసేందుకు సీఎం కేసీఆర్ కృతనిశ్చయంతో పనిచేస్తున్నారని ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మ అన్నారు. తెలంగాణ రాష్ట్రం గౌరవ వర్కింగ్ ప్రెసిడెంట్ పురపాలక శాఖ, ఐటీ శాఖ మంత్రి వర్యులు కేటీఆర్ పిలుపు మేరకు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు న్యాయకత్వలో వనమా రాఘవేంద్రరావు సూచనలతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సెంటర్ నందు రైతన్నలకు 19 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలుపుతూ సీఎం కేసీఆర్, వనమా ప్లెక్సీకి క్షీరాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, వనమా ప్లెక్సీకి ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, రైతు సమితి కన్వీనర్ వట్టికొండ సాంబశివరావు, కొండలరావు, వినోద్, ఐకె సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ పూర్ణ, జగన్, నాగరాజు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు వనమా అభిమానులు తదితరులు పాల్గొని ధన్యవాదాలు తెలిపారు.



# ఎఫ్‌ఆర్‌ఓ హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు



- సంచలన తీర్పు వెలువరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్
- శ్రీనివాసరావు హత్య కేసులో ఏడు నెలలోపే విచారణ పూర్తి...
- నిందుతులకు శిక్షపడడంలో పోలీసుల కృషి అభినందనీయం
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ జి.వినీత్ ఐపిఎస్
- హెడ్ కానిస్టేబుల్, లైజన్ ఆఫీసర్‌లను ప్రత్యేకంగా అభినందించి, సత్కరించిన జిల్లా ఎస్పీ



**శామ్, ఆగష్టు03(కెరటం ప్రతినిధి)**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫారెస్ట్ అధికారి శ్రీనివాస్ రావు హత్య కేసులో ఇద్దరు నిందితులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సంచలన తీర్పు వెలువరించారు. ఎఫ్‌ఆర్‌ఓ శ్రీనివాసరావు హత్య కేసులో గురువారం ఇద్దరికీ జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ప్రకారం వివరాలు.... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలము చంద్రుగొండ రేంజ్ రావికంపాడు సెక్షన్ శిక్షణ ఆఫీసర్ తేజావత్ రామారావు 2022 నవంబరు 22న ఉదయం 10 గంటల సమయంలో తాను, చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు కలిసి పోకలగూడెం అటవీ ప్రాంతంలోని ప్లాంటేషన వెళ్లి పరిశీలించి దగ్గరలో ఉన్న నేచురల్ ఈగ్రేషన్ వర్కు చేయుచున్న వారి పనులు పరిశీలించి తిరిగి వెళు తుండగా పొకలగూడం కంపార్ట్మెంట్ నెంబర్ 91 బెండలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రబోడు గొత్తికోయల గుంపు దగ్గరలో ఉన్న ప్లాంటేషన్ వాచర్ భుక్య రాములు తమ వద్ద ఉన్న రావికంపాడు బేస్ క్యాంపు వాచరు ప్రసాద్ ఫోన్ చేసి ప్లాంటేషన్లో చందు కొండ మండలం గీతాల పాడు, ఎర్రబోడుకు చెందిన మడకం తుల, పోడియం నంగాలు ప్లాంటేషన్‌లో పశువులను మేపుతున్నారని దానివల్ల మొక్కలు పాడవుతాయని ఇకనుంచి వేరేచోటికి వెళ్లి మేపుకోండి అని చెప్పగా వారు తనతో గొడవ పడుతున్నారని ఎఫ్‌ఆర్‌ఓ రామారావుకు ఫోన్ చేసి సమాచారం అందించాడు. ఎఫ్‌ఆర్‌ఓ రామారావు పశువులను మేపుతున్న స్థలం వద్దకు చేరుకొని మడకం తుల, పొడియం నంగాలు పశువులను ప్లాంటేషన్ మేపుతుండడం చూసి ఎఫ్‌ఆర్‌ఓ శ్రీనివాసరావు ఇచ్చట పశువులను మేపితే మొక్కలు తొక్కుతాయని, నష్టం వస్తాయని మీరు ఇచ్చట నుండి తోలుకొని వేరేచోట మెపుకోవాలని నిందితులకు సూచించాడు. అయినప్పటికీ నిందితులు ఇద్దరు పశువులను అలాగే మేపుతుండడంతో ఎఫ్‌అర్‌ఓ శ్రీనివాసరావు సెల్ఫోన్‌లో ఫోటో తీయడం ప్రయత్నించగా గుత్తి కోయలు గొడవ ప్రారంభించారు. గుత్తి కోయలు అటవీ అధికారులతో గతంలో కూడా ఈ భూమిని మా నుండి లాక్కున్నారని అంటూ దాడికి ప్రయత్నించారు. అటవీ అధికారులను చంపాలని ఉద్దేశంతో కర్రతో దాడి చేసి కొట్టడం ప్రారంభించారు. ఎఫ్‌ఆర్‌వో శ్రీనివాసరావుపై దాడి చేయడం గమనించిన స్థానికులు కొందరు వచ్చి ఆపడానికి ప్రయత్నించారు. వెంటనే నిందితులు మడకం తుల, పోడియం నంగాలు ఇద్దరు వెంటనే వారి వద్ద ఉన్న కత్తులతో దాడి చేసి ఎఫ్‌ఆర్‌ఓ శ్రీనివాసరావును తల వెనుక భాగంలో, మెడపై నరికినారు. గుత్తి కోయల దాడితో తీవ్ర గాయాలపాలైన ఎఫ్‌ఆర్‌ఓ శ్రీనివాసరావును విషయమును స్థానికులు తోటి అధికారులు కొత్తగూడెంలోని ఉన్నతాధికారులకు సమాచారం అందించగా వారు కారు పంపించినారు. తీవ్ర గాయాల పాలైన శ్రీనివాసరావును వెంటనే కారులో చంద్రుగొండ పిహెచ్సికి తీసుకొని వెళ్ళగా ఫస్ట్ ఎయిడ్ చేసి మెరుగైన వైద్యం కొరకు ఖమ్మం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో వైద్యులు పరీక్షించి మృతి చెందారని తెలియపరిచారు. ఎఫ్‌ఆర్‌ఓ శ్రీనివాసరావు హత్యపై చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి.విజయలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**ఏడు నెలల్లో విచారణ పూర్తి**

విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ అధికారి శ్రీనివాసరావును గుత్తి కోయలు దాడి చేసే హత్య చేయడం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీసులు వేగంగావిచారణ పూర్తిచేసి నిందితులపై కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయస్థానం విచారణ ఏడు నెలల్లోనే పూర్తి చేయడం విశేషం. కోర్టులో 20 మంది విచారణ సాక్షులను విచారించిన అనంతరము గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయస్థానం ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ పిపి పోసాని రాధాకృష్ణమూర్తి నిర్వహించారు. కోర్టు లైసన్ ఆఫీసర్ బాబు కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎం.రవి లు సహకరించారు.

**శిక్షపడడంలో పోలీసుల కృషి అభినందనీయం : ఎస్పీ**

గత సంవత్సరం నవంబర్ 22వ తేదీన చంద్రుగొండ మండలం,ఎఱ్ఱబొడు గుత్తికోయ గ్రామ శివార్లలో విధులలో ఉన్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావును విచక్షణా రహితంగా నరికి చంపిన ఇద్దరు నిందితులకు ఈ రోజు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ పాటిల్ వసంత్ గారు జీవిత ఖైదుతో పాటు 1000 రూపాయల జరిమానాను విధిస్తూ తీర్పును వెలువరించారు. నిందితులపై చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనాత్మకమైన ఈ కేసులోని నిందితులు మడకం తులా, పోడియం నంగా లను పోలీసులు వెంటనే అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగింది. హత్య చేసిన ఇద్దరు నిందితులకు త్వరితగతిన శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది బాగా కృషి చేశారని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ అన్నారు. నేరం చేసిన వారికి చట్టపరంగా ఖచ్చితంగా శిక్ష పడుతుందని తెలియజేసారు. నిందితులకు ఇద్దరికీ శిక్ష పడేవిధంగా కృషిచేసిన విచారణాధికారి ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణ,కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ రవి,లైజన్ ఆఫీసర్ వీరబాబులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు.





# ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్

**శామ్, ఆగష్టు03(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం మున్సిపాలిటీ 6,35వ వార్డులలో అంగన్వాడి సెంటర్ కూలీ లైన్ జడ్పీహెచ్ స్కూల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ పాల్గొన్నారు. అనంతరం చిన్నపిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ 1 నుండి 2 సంవత్సరముల పిల్లలకు ఆల్బెండజోల్ సగం మాత్ర, 2 నుండి 3 సంవత్సరముల పిల్లలకు ఆల్బెండజోల్ పూర్తి మాత్ర చెంచాలో పొడిచేసి నీళ్లలో కలిపి అంగన్వాడి కేంద్రంలో స్కూల్లో పిల్లలకు త్రాగించడం జరిగింది. 3 నుండి 19 సంవత్సరముల



పిల్లలకు మాత్ర నమిలి చప్పరించిన తరువాత నీరు త్రాగవలెను ఆల్బెండజోల్ మాత్ర ఆహారము తీసుకున్న తరువాతనే ఇవ్వవలెనని ఆల్బెండజోల్ మాత్రను ఇంటిదగ్గర వేసుకునుటకు ఇవ్వకూడదని ఆల్బెండజోల్ మాత్రను ఖాళీ కడుపుతో ఉన్నవారికి ఇవ్వకూడదని ఆల్బెండజోల్ మాత్రను ఎట్టి పరిస్థితుల్లో డైరెక్ట్ గా మింగకూడదని నమిలిన తర్వాత ఒక గ్లాసు నీటితో మింగవలెనని మాత్ర మింగిన తర్వాత ఏ రకమైన పిల్లలకు ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినచో వెంటనే సంబంధిత ఆరోగ్య సిబ్బందికి వైద్యాధికారికి తెలియజేయాలని వారన్నారు. కావున ఈ కార్యమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు ఈ కార్యక్రమాలో 35వ వార్డు కౌన్సిలర్ రుక్మేందర్ బండారి, 27వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్ బాబు, డాక్టర్ నేహా అమ్రిన్, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి. సిహెచ్ఓ లక్ష్మి, అరే హెచ్ ఎస్ నిర్మల, ఏఎన్ఎం సమ్మక్క, ఆశ గంగా, సుశీల, ఆరో వార్డు అంగన్వాడి టీచర్ రాధిక, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

- రూ.19వేల కోట్ల రైతుల రుణమాఫీ గొప్ప విషయం
- రైతుల సంక్షేమానికి ఎంతో కృషి
- రైతన్నలను ఆర్థికంగా ఉన్నతంగా తీర్చిదిద్దే వరకు విశ్రమించని సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ పూర్ణ
- రైతు రుణమాఫీ చేయడం పట్ల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పూర్ణ



శామ్, ఆగష్టు03(కెరటం ప్రతినిధి)

రైతు బాంధవుడు, రైతన్నల కష్టాలను తెలిసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని, రూ.19వేల కోట్ల రైతుల రుణమాఫీ కేవలం 15 రోజుల్లోనే అందజేయాలని ఆదేశాలు జారీ చేయడం గొప్ప విషయమని, రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, రైతన్నలను ఆర్థికంగా ఉన్నతంగా తీర్చిదిద్దే వరకు విశ్రమించకుండా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్రం గౌరవ వర్కింగ్ ప్రెసిడెంట్ పురపాలక శాఖ, ఐటీ శాఖ మంత్రి వర్యులు కేటీఆర్ పిలుపు మేరకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సెంటర్ నందు రైతన్నలకు 19 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలుపుతూ సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ... రైతుల కండ్లల్లో ఆనందాలు నింపా లన్న ఆలోచనతో రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని పున:ప్రారంభించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు నిర్ణయించడం సంతోషించదగ్గ విషయమ న్నారు. తెలంగాణ రైతాంగ సంక్షేమం వ్యవసాయ భివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. కేంద్రం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయం వల్ల ఏర్పడిన మందగమనం, కరోనా వల్ల సంభవించిన ఆర్థిక సమస్యలు, ఎఫ్ఆర్బీఎం నిధులను విడుదలచే యకుండా కేంద్రం, తెలంగాణ పట్ల అనుసరించిన కక్షపూరిత చర్యలు తదితర కారణాల వల్ల ఆర్థికలోటుతో ఇన్నాళ్లు కొంత ఆలస్యమైందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ కృషి మూలంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తిరిగి చక్కదిద్దుకున్న నేపథ్యంలో, రాష్ట్రంలో రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని పున:ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న దని తెలిపారు. రైతులకు అందించాల్సిన రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, సాగునీరు వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో నిరాఘా టంగా కొనసాగిస్తూనే వస్తున్నదన్నారు. వ్యవసాయ భివృద్దికి ఎన్నో ఆదర్శవంతమైన కార్యక్రమాలకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని, తద్వారా రైతు సాధికారత సాధించే వరకు వారిని ఆర్థికంగా ఉన్నతంగా తీర్చిదిద్దే వరకు సీఎం కేసీఆర్ విశ్రమిం చకుండా శ్రమిస్తున్నారని అన్నారు. రైతుబంధు తరహాలో విడతల వారీగా కొనసాగిస్తూ నెల పదిహేనురోజుల్లో, సెప్టెంబర్ రెండో వారం వరకు, రైతు రుణ మాఫీ కార్యక్రమాన్ని సంపూర్ణంగా పూర్తిచే యాలని సీఎం కేసీఆర్ స్పష్టమైన ఆదేశాలివ్వడం రైతుల పట్ల సీఎం కేసీఆర్‌కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదే విపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు, రైతు సమితి కన్వీనర్ వట్టికొండ సాంబశివరావు, ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మ, కొండలరావు, వినోద్, ఐకె సత్యనారాయణ, జగన్, నాగరాజు, ప్రజా ప్రతిని ధులు కార్యకర్తలు నాయకులు వనమా అభిమానులు తదితరులు పాల్గొని ధన్యవాదాలు తెలిపారు.



# వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

శామ్, ఆగష్టు03(కెరటం ప్రతినిధి)

వరద బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని,వారికి శాశ్వత పరిష్కారం చూపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో పర్యటించి బాధితులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ఇండ్లు నీటమునిగి పేద ప్రజలు అపార నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు.వర్షాలు బాగా పడినప్పుడల్లా ఇదే పరిస్థితి నెలకొంటుందని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారన్నారు.వరద బారిన పడకుండా శాశ్వత పరిష్కారం చూడాలని స్వంత స్థలం ఉన్నవారికి గృహలక్ష్మీ పథకం కింద 5 లక్షల రూపాయలు ఇవ్వాలని,ఇల్లులేని పేద వారికి ఇంటి స్థలాలు మంజూరు చేసి బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని పేర్కొన్నారు.ప్రతీ కుటుంబానికి నెల రోజులకు సరిపోయే నిత్యావసర సరుకులు అందించాలని,అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతీ గ్రామానికి వైద్య బృందాలను పంపి వైద్యంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండి రమణి,అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు కేతిని కుమారి,కోలా మల్లికా,ఎర్రంశెట్టి రాజేశ్వరి,బాణోత్ లీలా తదితరులు పాల్గొన్నారు.





## సీఎం కేసీఆర్‌ని అసెంబ్లీలోని వారి ఛాంబర్‌లో కలిసిన ప్రభుత్వ విప్ రేగా

శామ్, ఆగష్టు03(కెరటం ప్రతినిధి)

ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా హాజరైన ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు సీఎం కేసీఆర్‌ని వారి ఛాంబర్‌లో కలిసి,రైతు సంక్షేమం, ప్రజా సంక్షేమం దిశగా మరోసారి పలు ప్రగతి నిర్ణయాలు తీసుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు ఇటీవల కేబినెట్లో తీసుకున్న పలు నిర్ణయాలతో పాటు, గురువారం తీసుకున్న రైతు రుణమాఫీ నిర్ణయానికి కృతజ్ఞతాభినందనలు తెలిపారు. అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు సీఎం కేసీఆర్‌కి పుష్పగుచ్ఛాలు అందించి, తమ నియోజకవర్గ రైతుల తరపున ప్రజల పక్షాన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు, పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, వైరా శాసనసభ్యులు రాములు నాయక్, ఇల్లందు శాసనసభ్యురాలు బానోతు హరిప్రియ నాయక్, అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



విజయవంతంగా నాన్-సర్జికల్

# మిట్రల్ వాల్వ్ ప్రోసీజర్

- తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించడం ఇదే తొలిసారి
- అరుదైన ఘనత సాధించిన అపోలో కార్డియాలజిస్టులు

హైదరాబాద్, ఆగష్టు03(కెరటం ప్రతినిధి)

స్ట్రక్చరల్ హార్ట్ డిసీజ్‌పై స్పెషలిస్ట్‌గా పేరుగాంచిన ప్రఖ్యాత ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రంగారెడ్డి నేతృత్వంలోని అపోలో హాస్పిటల్స్, జూబ్లీహిల్స్ కార్డియాలజిస్ట్‌ల వైద్య బృందం పునరావృత గుండె వైఫల్యం సమస్యతో బాధపడుతున్న 87 ఏళ్ల వృద్ధురాలు లీలా నాయర్‌కు చికిత్స చేయడానికి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనే మొదటిసారిగా మిట్రాక్లిప్ అనే అద్భుతమైన చికిత్సా విధానాన్ని ప్రవేశపెట్టింది. తీవ్రమైన మిట్రల్ వాల్వ్ రెగర్జిటేషన్ లేదా మిట్రల్ వాల్వ్ ద్వారా రక్తం తిరిగి వెనుకకు వస్తున్న ఈ రోగికి ప్రత్యేకమైన డబుల్ మిట్రాక్లిప్ ప్రక్రియతో కూడిన సంక్లిష్టమైన మరియు సరికొత్త చికిత్సా ప్రక్రియ సీనియర్ కార్డియాలజిస్టులు డాక్టర్ మనోజ్ అగర్వాల్ మరియు డాక్టర్ పిసి రథ్ మరియు సీనియర్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే మార్గదర్శకత్వంలో నిర్వహించడం జరిగింది. మిట్రల్ వాల్వ్ రెగర్జిటేషన్ లేదా వాల్వ్ యొక్క లీకేజ్, ప్రబలంగా ఉండే ఒక గుండె జబ్బు, ఎడమ గుండె గదుల మధ్య వాల్వ్ సరిగ్గా మూసివేయడంలో విఫలమైనప్పుడు, గుండె నుండి రక్తం వెనుకకు లీకేజీకి దారితీస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 24 మిలియన్ల మంది ప్రజలను ఈ సమస్య ప్రభావితం చేస్తున్నది, వాల్వులర్ హార్ట్ డిసీజ్‌లలో ఇది మూడవ అత్యంత సాధారణ రూపంగా ఉన్నది. సాంప్రదాయిక చికిత్సల్లో మినిమల్-ఇన్వేసివ్ మిట్రల్ వాల్వ్ సర్జరీ ఉంటుంది, ఇది ప్రభావవంతంగా ఉండవచ్చు కానీ పెద్ద వయస్సులో ఉండే వృద్ధ రోగులకు లేదా అధిక-ప్రమాదకరంతో కూడుకున్న రోగులకు దీనిని నిర్వహించడంలో సమస్యలను కలిగిస్తుంది. నాన్-సర్జికల్ మిట్రాక్లిప్ విధానం అనేది ఒక మంచి ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది, తీవ్రమైన మిట్రల్ వాల్వ్ రెగర్జిటేషన్ ఉన్నవారిలో చికిత్సా ఫలితాలను బాగా మెరుగుపరుస్తుంది. మిట్రాక్లిప్ ప్రక్రియ అనేది ఒక విప్లవాత్మకమైన, అతి తక్కువ ఇన్వేసివ్ ప్రక్రియ, ఇది మిట్రల్ వాల్వ్ అంచులను ఒకదానితో ఒకటి పట్టుకునేలా ఒక క్లిప్‌ను చొప్పించడానికి ఒక కాథెటర్‌ను కలిగి ఉంటుంది,